WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 80 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | గురువారం 30 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

## రియల్టర్ల ఆగడాలకు
# చెక్!

- మార్ట్గేజ్ ధ్రువీకరణకు కొత్త పాలసీ సిద్ధం!
- మౌలిక వసతులు పూర్తికాకున్నా తప్పుడు సర్టిఫికెట్లతో మార్ట్గేజ్ ఆస్తులు వెనక్కు
- పట్టణ ప్రణాళిక అధికారులు బిల్డింగ్‌ను తనిఖీ చేసి ఓసీ జారీ
- మార్ట్గేజ్ ధ్రువీకరణకు యూఎల్‌బీల బాధ్యత



**హైదరాబాద్**

హైదరాబాద్‌లో నగర జనాభా పెరుగుతున్నందున కుప్పలు కుప్పలుగా అపార్ట్‌మెంట్‌లు పుట్టుకొస్తునే ఉన్నాయి. ఇలా కట్టిందే ఆలస్యం అలా కొనుగోలు అవుతున్నాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది పలు మోసాలకు పాల్పడుతున్నారు. భవనంలో మౌలిక వసతులు పూర్తికాకున్నా తప్పుడు సర్టిఫికెట్లతో పురపాలక సిబ్బంది సాయంతో మార్ట్గేజ్ ఆస్తులను విడిపించుకుని వాటిని ఇతరులకు విక్రయిస్తున్నారు. ఇటీవల ఓ బిల్డర్ హైదరాబాద్‌లో ఈ తరహా మోసానికి పాల్పడ్డాడు. ఇకపై ఇలాంటి ఉల్లంఘనలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించడం కుదరదని తెలిపింది. ఇలాంటి మోసాలు ఎక్కువగా పుర, నగర పాలికల్లో ఉండే దిగువ స్థాయి అధికారులు, కొందరు బిల్డర్లు కుమ్మక్కై చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దాంతో మార్ట్?గేజ్? విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు పలు సంస్కరణలు తీసుకుని వచ్చింది. ఈ విధానాన్ని మొదట హైదరాబాద్?లోని మహానగర పరిధిలో చేయనున్నట్లు తెలుస్తోంది. దీన్ని ఒకటి, - మిగతా 3లో



యాంటీ పేపర్ లీక్ బిల్లుకు
## లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

- విపక్షాల నినాదాల మధ్య ఆమోదం
- మూజువాణి ఓటుతో యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం
- బిల్లును జేపీసీకి పంపాలని డిమాండ్ చేసిన కొందరు ఎంపీలు
- ఎంపీలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా



## విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-

- వారికి క్షమాపణ చెప్పను: రాహుల్ గాంధీ
- సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు
- విద్యార్థులపై దాడికి అమిత్‌షాయే బాధ్యుడు
- రాహుల్‌గాంధీ ఆరోపణలు

## తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్

- 7,437 ఉద్యోగాలకు నోటిఫికేషన్
- తెలంగాణలో పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా ఖాళీల భర్తీ
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, తేదీలు త్వరలో ప్రకటన
- దరఖాస్తుకు ముందే వైద్య పరీక్షలు చేయించుకోవాలని అభ్యర్థులకు సూచన




## పలు జిల్లాలో
# భారీ వర్షం



- మేడారం దర్శనానికి వచ్చిన కారుడ్రైవర్ గల్లంతు
- మంచిర్యాల జిల్లాలో గోడ కూలి నలుగురికి గాయాలు..వాగు దాటుతూ ఆదివాసీ మహిళ మృతి

**మంచిర్యాల/ములుగు/ఖానాపూర్**

తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ములుగు జిల్లాలో భారీ వర్షం కారణంగా పలు వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో పలు ఏజెన్సీ గ్రామాలకు బాహ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. వాజేడు మండల పరిధిలోని ఇసుక వాగు డైవర్షన్ రహదారిపై ప్రవహిస్తుండటంతో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు వాగు ఆవతలి వైపున ఉన్న 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పేరూరు వద్ద గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 10 మీటర్లకు చేరుకుంది. ? మేడారం సమ్మక్క, సారలమ్మల దర్శనానికి వచ్చిన హైదరాబాద్ ఘట్‌కేసర్‌కు చెందిన కారు డ్రైవర్ తిమ్మయ్య జంపన్నవాగులో వరద ఉధృతికి గల్లంతయ్యాడు. వెంకటాపురం(కె) మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టులోకి సామర్థ్యానికి మించి వరద చేరడంతో నాలుగు గేట్లను ఎత్తి దిగువకు - మిగతా 3లో



## 2028 నాటికి ఈవీ ఎయిర్ అంబులెన్స్, ట్యాక్సీలు

- రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్!
- నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్
- హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చు
- హెలిప్యాడ్‌తో పనిలేకుండా ఇళ్ల పైకప్పుల పైనే ల్యాండింగ్?

'సర్'కు సంక్షేమ పథకాలకు
# సంబంధం లేదు

- 3లోగా ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ 100% పూర్తిచేయాలి
- పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి
- నిర్లక్ష్యం వహిస్తే బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై కఠిన చర్యలు
- ఏఎస్డీ జాబితా తయారీలో బీఎల్‌ఏల సంతకాలు తప్పనిసరి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి స్పష్టీకరణ




**హైదరాబాద్**

ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు మాత్రమేనని, సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ సుదర్శన్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం ఎస్ఐఆర్ ప్రక్రి య పురోగతి, డిజిటలైజేషన్‌పై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడు తూ.. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు ఐదు రోజులు గడువు మాత్రమే ఉన్నందున, ఆగస్టు 3లోగా డిజిటలైజేషన్ ప్రక్రియ 100% పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 76% డిజిటలైజేషన్, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 90% వరకు పూర్తయిందని, ఖానాపూర్, బాలొండ, - మిగతా 3లో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**భారీ వర్షాలు కురిసే అవకాశం**
**అన్ని శాఖల అధికారులు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలి**
**భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలుగు జ్యోతి న్యూస్):

రానున్న 36 గంటల్లో వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. భారీ వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాల హెచ్చరికల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమ కార్యస్థానాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహం సమయంలో నదులు వాగులు కాలువలు చెరువులు వంటి జలవనరుల వద్దకు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని నీటి ప్రవాహాన్ని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని సూచించారు. అలాగే రహదారులు కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షిత తాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందించాలని కలెక్టర్ అన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో ఆసుపత్రుల్లో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా



అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రసవ సమయం సమీపించిన గర్భిణీలను ముందుగానే సమీప ఆసుపత్రులు లేదా గర్భిణీ వసతి కేంద్రాలకు తరలించి అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

# రవీంద్రభారతిలో కళల కాంతుల వెల్లువ..







**కళారాధన ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన" గురు పూజోత్సవం--2026**
**బినృత్య కళాకారుల అద్భుత ప్రదర్శనలు.. వివిధ డాన్స్ అకాడమీలకు పురస్కారాలు, పాల్గొన్న ప్రతి కళాకారుడికి ప్రశంసాపత్రాలు**
**బి పట్లూరి జయంతి ఎం.ఏ (కూచిపూడి) ఫౌండర్ ఆఫ్ కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు**

కుత్బుల్లాపూర్ జులై 29 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

భారతీయ గురు–శిష్య సంప్రదాయానికి ప్రతీకగా కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మెయిన్ హాల్ వేదికగా నిర్వహించిన గురు పూజోత్సవం--2026 అత్యంత వైభవంగా, కళాత్మకంగా ముగిసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన అనేక నృత్య అకాడమీలు, వందలాది మంది నృత్య కళాకారులు పాల్గొని తమ అద్భుతమైన ప్రదర్శనలతోప్రేక్షకులనుమంత్రముగ్ధులను చేశారు. ఉదయం ప్రారంభమైన ఈ సాంస్కృతిక మహోత్సవం రాత్రి వరకు కళాభిమానులను అలరించింది. భరతనాట్యం, కూచిపూడి తదితర శాస్త్రీయ నృత్య రూపాలతో పాటు గురు–శిష్య పరంపర గొప్పతనాన్ని చాటిచెప్పే ప్రత్యేక నృత్య ప్రదర్శనలు విశేష ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లు, ప్రశంసలు లభించాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాంత్ కొడాలి అభినయ సత్యభామ ఆచార్య శ్రీ కలాకృష్ణతో పాటు పలువురు సాంస్కృతిక ప్రముఖులు, నృత్య గురువులు, సంగీత విద్వాంసులు, కళాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ డాన్స్ అకాడమీలకు ప్రత్యేక అవార్డులు ప్రదానం చేయగా, ప్రతి కళాకారుడికి పాల్గొన్నందుకు గుర్తింపుగా సర్టిఫికెట్లు అందజేశారు. నృత్య గురువులను ఘనంగా సత్కరించి వారి కళాసేవను కొనియాడారు. ఈ సందర్భంగా కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు పట్లూరి జయంతి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలనే సంకల్పంతో గురు పూజోత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన అన్ని నృత్య అకాడమీలు, గురువులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు అందించిన సహకారం వల్లే ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించిందని ఆమె పేర్కొన్నారు. గురు–శిష్య బంధానికి అద్దం పట్టిన ఈ మహోత్సవం కళాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సాంస్కృతిక వేడుకగా నిలిచిందని పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. రానున్న సంవత్సరాల్లో మరింత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి భారతీయ శాస్త్రీయ నృత్య కళలకు విశిష్ట వేదికగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# బోనకల్‌లో సోలార్ విద్యుత్‌కు మార్గం సుగమం

**హైట్ విద్యుత్ స్తంభాల పనులకు శ్రీకారం...**
**చిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో హైట్ పోల్స్ ఏర్పాటు పనులను ప్రారంభించిన ఉప సర్పంచ్ బానోతు కొండ...**
**గ్రామంలో ఆధునిక విద్యుత్ సౌకర్యాల దిశగా మరో అడుగు -- సోలార్ కోసం హైట్ పోల్స్ ఏర్పాటు ప్రారంభం...**

బోనకల్,జూలై 29 తెలుగు జ్యోతి ప్రతినిధి:

బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో సోలార్ విద్యుత్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి చిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో హైట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసే పనులను గ్రామ ఉప సర్పంచ్ బానోతు కొండ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ మౌలిక సదుపాయాలను ఆధునికీకరించేందుకు గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. హైట్ విద్యుత్ స్తంభాల ఏర్పాటు ద్వారా సోలార్ విద్యుత్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడంతో పాటు, విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపడుతుందని అన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల సౌకర్యాలే లక్ష్యంగా దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. పనులను పరిశీలించిన ఉప సర్పంచ్ బానోతు కొండ సంబంధిత అధికారులకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ గ్రామంలో మెరుగైన విద్యుత్ సదుపాయాలు అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. 1. వార్డ్ మెంబర్ యార్లగడ్డ కుమారి,11 వార్డ్ నెంబర్ ఉప్పర్ శీను,విద్యుత్ శాఖ అధికారులు.సబ్ ఇంజనీర్ హరి



ప్రవీణ్ , లైన్ ఇన్స్పెక్టర్ జమీర్ , బోనకల్ లైన్ ఇన్స్పెక్టర్ ఐ సీతయ్య, అసిస్టెంట్ లైన్మెన్ బానోతు రాజేష్ , దస్తగిరి, గ్రామస్తులు తేలూరి రమేష్,వెన్నపోయిన వెంకటేశ్వం రావు, జై రాజు, శ్రీను గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం మార్కెట్‌లో అధిక వసూళ్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి




**బీజేపీ టౌన్ అధ్యక్షులు శీలం విద్యాసాగర్**

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

కొత్తగూడెం పట్టణంలోని రోజువారీ మార్కెట్, రైతు బజార్ ప్రతి ఆదివారం నిర్వహించే సంతలో కాంట్రాక్టర్లు మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించిన రుసుములకు విరుద్ధంగా అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని బీజేపీ కొత్తగూడెం టౌన్ అధ్యక్షులు శీలం విద్యాసాగర్ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి, మేయర్ కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించామని చెప్పి మున్సిపల్ అధికారులు తమ బాధ్యత నుండి తప్పించుకోవడం సరైన విధానం కాదన్నారు. టెండర్ ద్వారా కార్పొరేషన్‌కు ఆదాయం వస్తున్నందున కాంట్రాక్టర్ల వసూళ్లపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందని పేర్కొన్నారు. పండ్ల వ్యాపారుల నుండి 20 రూపాయలు, ఇతర చిన్న వ్యాపారుల నుండి 30 మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా 50 నుండి 60 వరకు వసూలు చేస్తున్నట్లు పలువురు వ్యాపారులు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రతి ఆదివారం నిర్వహించే సంతలో ఒక్కో దుకాణం నుండి 100 వరకు బలవంతంగా వసూలు చేస్తున్నారని దీంతో రైతులు చిన్న వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే దుకాణాల అద్దెలు, రవాణా ఖర్చులు, ఇతర నిర్వహణ వ్యయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్న వ్యాపారులు రైతులపై ఈ అక్రమ వసూళ్లు మరింత ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి అధిక రుసుములు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించిన అధికారిక రుసుముల పట్టికను రోజువారీ మార్కెట్, రైతు బజార్, ఆదివారం సంతతో పాటు అన్ని మార్కెట్ ప్రాంగణాల్లో ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా బహిరంగంగా ప్రదర్శించాలని కోరారు. చిన్న వ్యాపారులు రైతుల హక్కులను కాపాడేందుకు అవసరమైతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కూడా చేపడతామని శీలం విద్యాసాగర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి చంద్రగిరి రమేష్, కలంకార్ రాజశేఖర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బంధువుల యామిని పూర్ణా, చంటి రాజ, భాస్కర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీ,ఎస్సీ కాలనీ ఐకెపి భవనాని కి శంకుస్థాపన చేసిన సర్పంచ్ మందా,కరుణ...

బోనకల్,జూలై 29 తెలుగు జ్యోతి ప్రతినిధి:



మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఐకెపి కార్యాలయ భవనానికి బుధవారం గ్రామ సర్పంచ్ మందా కరుణ, బీసీ కాలనీ ఎస్సీ కాలనీలో భవనాని కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందా కరుణ ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ,గోవిందాపురం (ఎల్)గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామానికి న ఐకెపి కార్యాలయ భవనం మంజూరు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, కారంగుల చంద్రయ్య, చేశారు పంచాయతీ రాజ్ ఏఈ అశోక్ ,పంచాయతీ కార్యదర్శి కే మురళి, వార్డ్ సభ్యులు, ముత్తారపు రవి,జెట్టం వీరబాబు, కళ్యాణపు నాగేశ్వరరావు, షేక్ సైదా ,మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, మాజీ జెడ్పిటిసి బోనకల్ ఉప సర్పంచ్ బానోతు కొండ మాజీ సర్పంచ్ బాబు,మహిళా సంఘాల ప్రతినిధులు,శాంతి ,కరుణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు సాయిబాబ ప్రత్యేక పూజ లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్ తెలుగు జ్యోతిపతి నిధి జూలై 29



నిజాంపేట సర్కిల్ రాజీవ్ గృహకల్ప సాయిబాబా ఆలయంలో ఆలయ చైర్మన్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఆలయ అధ్యక్షుడు బుద్దా రమణబాబు ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు బుద్దా రమణ బాబు ఆలయ అర్చకులు సతీష్ పూర్ణకుంభంతో కొలను శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి సాయిబాబా శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడి కుటుంబంలో తీవ్ర విషాదం: తెల్లబోయిన వెంకట్రామ కన్నుమూత..




**నివాళులర్పించిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు,గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్...**

బోనకల్ జులై 29 తెలుగు జ్యోతి ప్రతినిధి:

చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తెల్లబోయిన ఆదినారాయణ తల్లి తెల్లబోయిన వెంకట్రామ మంగళవారం రాత్రి అకస్మాత్తుగా స్వర్గస్తుల య్యారు. ఆమె మృతితో గ్రామంలోనూ, బిఆర్ఎస్ పార్టీ వర్గాల్లోనూ తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.?ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు బుధవారం ఉదయాన్నే చొప్పకట్లపాలెం గ్రామానికి చేరుకున్నారు. మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం శోకసంద్రంలో ఉన్న బిఆర్ఎస్ నాయకుడు ఆదినారా యణను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్‌తో పాటు గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్, బిఆర్ఎస్ పార్టీ కీలక నాయకులు,ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, మృతురాలికి కడసారి నివాళులు అర్పించారు.

# ప్రజా సేవకే అంకితం!







**పోలంపల్లి నేలలో ఉదయించిన నిజమైన శ్రమజీవి దారేల్లి చిరంజీవి!...**

వత్సవాయి జులై 29 తెలుగు జ్యోతి ప్రతినిధి:

నమ్మిన సిద్ధాంతం కోసం, నమ్ముకున్న నాయకుడి కోసం అహర్నిశలూ శ్రమించే సిసలైన కార్యకర్త, ప్రజా సేవకు ప్రతిరూపం దారేల్లి చిరంజీవి. పోలంపల్లి నేలపై పుట్టి, చెమట చిందించి కష్టపడే ఒక సాధారణ శ్రామికుడిగా జీవితాన్ని ప్రారంభించిన చిరంజీవి, ఈరోజు గ్రామంలో ప్రతి ఒక్కరి గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు.

**నమ్మకం... సేవా దృక్పథం!..**

దారేల్లి చిరంజీవి అంటే కేవలం ఒక పేరు మాత్రమే కాదు, అదొక నమ్మకం, ఒక ఉదారతకు నిదర్శనం. తనకు ఉన్నంతలోనే తోటివారికి సహాయపడే గొప్ప మనసు ఆయనది. రూపాయి ఉంటే అందులో అర్ధరూపాయి కష్టాల్లో ఉన్నవారికి పంచి ఇచ్చే కల్మషం లేని సేవా దృక్పథం ఆయన సొంతం. నిజమైన 'శ్రమజీవి'గా, ఆపదలో ఉన్నవారికి మేలు చేసే 'సేవా నాయకుడు'గా గుర్తింపు పొందారు.

**మన్నే బాలకృష్ణ అడుగుజాడల్లో...**

పోలంపల్లి సొసైటీ అధ్యక్షులైన శ్రీ మన్నే బాలకృష్ణ పై చిరంజీవికి అపారమైన అభిమానం. బాలకృష్ణ మాటను వేదంగా భావిస్తూ, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మన్నే వారి కుటుంబంలో అత్యంత ఆత్మీయుడిగా మారారు.

**శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) లక్ష్మణరేఖ!..**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)నాయకత్వానికి, వారి ఆశయాలకు ఫిదా అయిన సైనికుడిగా చిరంజీవి ముందువరుసలో నిలుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఏ పిలుపునిచ్చినా కార్యరంగంలోకి దూకే సిసలైన అభిమానిగా, నిబద్ధత గల నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు.

**ఒక్క వాక్యంలో దారేల్లి చిరంజీవి అంటే...!**

"అహంకారం లేని వ్యక్తిత్వం... కల్మషం లేని సేవా దృక్పథం! నమ్ముకున్న నాయకుడి కోసం,నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణమిచ్చే నిజమైన కష్టజీవి...!"

ఆయన ఉదారత, వ్యక్తిత్వం, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే. దారేల్లి చిరంజీవి కి సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన విషయాలు, ప్రత్యేక కథనాలు త్వరలోనే మీ ముందుకు తీసుకొస్తాం.

# వసంత నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఐతవరంలో మెగా వైద్య శిబిరం...

**ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య...**

నందిగామ,ఎన్టీఆర్ జిల్లా జులై 29 తెలుగు జ్యోతి ప్రతినిధి:




సూర్య మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, కూటమి నేతలతో కలిసి సందర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య నందిగామ మండలం ఐతవరం గ్రామంలో మాజీ మంత్రివర్యులు శ్రీ వసంత నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఐతవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) భవనంలో సూర్య మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మాజీ మంత్రివర్యులు శ్రీ వసంత నాగేశ్వరరావు మరియు కూటమి నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య సందర్శించారు.ఈ సందర్భంగా వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్యులు మరియు నిర్వాహకులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. మాజీ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడేలా మెగా వైద్య శిబిరం నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మధిర అభయ సాయిబాబా మందిరంలో ఘనంగా మహా అన్నదానం...




**ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత రామనాథం, ఎస్సై నవిత..**

మధిర జులై 29 తెలుగు జ్యోతి ప్రతినిధి:

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మధిర మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన ఉన్న అభయ సాయిబాబా మందిరంలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత రామనాథం, స్థానిక ఎస్సై నవితలు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గురుపౌర్ణమి నాడు అన్నదానం వంటి పుణ్యకార్యాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. సాయిబాబా దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని, మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మందిర నిర్వాహకులు, భక్తులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒడియా క్యాంప్‌లో నూతన అంగన్‌వాడీ భవనం



**భవనాన్ని ప్రారంభించిన ఐటీసీ మిషన్ సునెహ్రా కల్**

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

చిన్నారుల సంరక్షణ, ప్రాథమిక బాల్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతుల బలోపేతానికి అంగన్వాడి కేంద్రాలను నెలకొల్పగా తాజాగా ఐటీసీ మిషన్ సునెహ్రా కల్(ఎమ్మెస్ కే) ఆధ్వర్యంలో సారపాక గ్రామ పంచాయతీ పరిధిలోని ఒడియా క్యాంప్‌లో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని బుధవారం ఐటీసీ మిషన్ సునెహ్రా కల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ స్వర్ణలత లెనినా మాట్లాడుతూ నాణ్యమైన అంగన్‌వాడీ మౌలిక వసతులు చిన్నారుల విద్య పోషకాహార మెరుగుదల తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, పిల్లల సంక్షేమాన్ని పెంపొందించేందుకు శాశ్వత కమ్యూనిటీ ఆస్తులను సృష్టిస్తున్న ఐటీసీ మిషన్ సునెహ్రా కల్, వాష్ ఇన్‌స్టిట్యూట్ కృషిని ఆమె అభినందించారు. అదే విధంగా సారపాక గ్రామ సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో మౌలిక వసతుల అభివృద్ధి మహిళా సాధికారత విద్య పారిశుద్ధ్యం తాగునీటి అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలకు ఐటీసీ అందిస్తున్న విశేష సహకారాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చెంగల్ రావు డీజీఎం--హెచ్ఆర్, ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్ జయప్రకాశ్ రామసామి, సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ ఐటీసీ మిషన్ సునెహ్రా కల్, గీత ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్, ఐటీసీ, తారాప్రసాద్, జి.ఆర్.బాలకృష్ణ ప్రోగ్రామ్ ఆఫీసర్, వాష్ ఇన్‌స్టిట్యూట్‌తో పాటు ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వాష్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## నందిగామ సీఐ వీరబాబుకు ఘన సన్మానించిన చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్,

**పాల్గొన్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగూర్ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 29



నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నందిగామ సీఐ వీరబాబును శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మామిళ్ల విట్టల్, టీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్ కలిసి సీఐ వీరబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు. నందిగామ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బండోనీగూడ గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ కురుమ, మోత్కుల గూడ గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్, రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు జిల్లెల్ల వెంకటరెడ్డి, బుగ్గోనీ గూడ మాజీ సర్పంచ్ బండి నీలమ్మ రాజు, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ గోవింద అశోక్, ఈర్లపల్లి మాజీ ఎంపీటీసీ కట్న శ్రీశైలం, టిఆర్ఎస్ పార్టీ నందిగామ మండల యువజన అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ చేగూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు తుగ్గుడం రవి, శ్రీను, పవన్, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి






**:కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలు ప్రమాదాలు అధికంగా నమోదవుతున్న బ్లాక్ స్పాట్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రహదారులపై పశువుల సంచారం అధికంగా ఉండటం వల్ల, ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రహదారులపై పశువులను నిర్లక్ష్యంగా వదిలే యజమానులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అతివేగంగా వాహనాలు నడపడం మైనర్లకు వాహనాలు అప్పగించడం సీటు బెల్టులు ధరించకపోవడం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు వినియోగించకపోవడం వంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు కట్టుదిట్టమైన అమలు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 42 బ్లాక్ స్పాట్లలో భద్రతా చర్యలకు సంబంధించిన పనులను వచ్చే నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. బ్లాక్ స్పాట్ల వద్ద హెచ్చరికలు సూచిక బోర్డులు రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా రహదారుల వెంట ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చివేయాలని రహదారుల ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి వాహనదారులకు స్పష్టమైన దృశ్యమానత కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు.

ప్రమాదాలు సంభవించినప్పుడు క్షతగాత్రులకు 'గోల్డెన్ అవర్'లో సకాలంలో వైద్య సేవలు అందేలా బ్లాక్ స్పాట్లకు సమీపంలోని ఆసుపత్రులను మ్యాపింగ్ చేయాలని అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో జనవరి నుండి ఇప్పటివరకు 289 రోడ్డు ప్రమాద కేసులు నమోదయ్యాయని అధికారులు వివరించారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి నవీకరించాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి అనూష సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హాఫీజ్‌పేట్ వైశాలి నగర్ అండర్‌పాస్ వద్ద ప్రమాదం నాలాలో గల్లంతైన వృద్ధుడి కోసం ముమ్మర గాలింపు









**70 ఏళ్ల బాలయ్య ఆచూకీ కోసం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన**

**పి ఏ సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచనలు**

తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి :29 జూలై :

హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ రైల్వే అండర్‌పాస్ వద్ద ప్రమాదవశాత్తు నాలాలో పడిపోయి గల్లంతైన 70 ఏళ్ల బాలయ్య ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో డీసీ శ్రీనివాస్, డీసీ సేవా ఇస్లావత్, టౌన్ ప్లానింగ్ ప్లానర్ శ్యామ్, సి ఎమ్ సి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పి ఏ సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు.గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలను వేగవంతం చేయాలని పోలీసు, హైడ్రా, ఎన్ డి ఆర్ ఎఫ్, సి ఎమ్ సి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ ఘటన చాలా బాధాకరమని, దురదృష్టకరమని ఆరెకపూడి గాంధీ తెలిపారు. అర్ధరాత్రి రెండు గంటల వరకు నాలా ఔట్‌లెట్, చెరువు ఇన్‌లెట్, ఔట్‌లెట్ ప్రాంతాలను స్వయంగా పరిశీలించినట్లు చెప్పారు. ప్రతి మ్యాన్‌హోల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ గాలింపు చర్యలను ముమ్మరం చేశామని, ఆచూకీ లభించే వరకు ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు.వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రాకూడదని సూచించారు. అలాగే అధికారులు పనులు జరుగుతున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు.బాలయ్య కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని, తాను కూడా అండగా ఉంటానని తెలిపారు.

# భారీ వర్షానికి వ్యక్తి గల్లంతు బాధితులను పరామర్శించిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్..



తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 29:

కొండాపూర్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ ప్రేమ్ నగర్ బీ బ్లాకు వద్ద ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు నాలాలో ప్రేమ్ నగర్ వాసి బాలయ్య(70) గల్లంతు అవ్వటం జరిగింది. ఈ విషయం తెలియగానే కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించటం జరిగింది. స్థానికులను, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన వ్యక్తి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలను వేగవంతం చేయాలని పోలీసు, హైడ్రా, ఎన్ డి ఆర్ ఎఫ్, సి ఎం సి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులను కోరారు. బాలయ్య కుటుంబసభ్యులను హమీద్ పటేల్ పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, ఎమ్మెల్యే గాంధీ తో కలసి మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఘనంగా "గురు పౌర్ణమి" వేడుకలు

**పాత పాల్వంచ సాయినగర్ దేవాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు**

**అన్నప్రసాద కార్యక్రమం.. తరలివచ్చిన భక్తులు**

**సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు**

**పాల్గొన్న భక్తజనం.. ఆలయాల్లో సందడే సందడి**

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బుధవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అంతేకాకుండా షిర్డీ సాయి ఆలయాలు అఖండ సాయినామస్మరణతో మారుమోగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ డివిజన్ పాత పాల్వంచ సాయి నగర్ ప్రాంతంలో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా భజన మందిరం, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో గురు పూజ మహోత్సవం భక్తుల సందడి మధ్య జరిగింది. ఆలయంలో 11 రకాల విశేష ద్రవ్యాలతో స్వామివారికి ఘనంగా అభిషేకాన్ని నిర్వహించారు. అదేవిధంగా 11 రకాల పండ్లు 11 రకాల విశేష స్వీట్లు ఐదు రకాల మహా నైవేద్యాల సమర్పణ కార్యక్రమం కొనసాగింది. పాలాభిషేకం తో పాటు 11 రకాల సుగంధ భరిత పుష్పాలతో స్వామివారికి నేత్రపరంగా అలంకరణ కార్యక్రమం జరిగింది. గురు పౌర్ణమి సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులకు, ఆలయ ధర్మకర్తలకు, ఉపాధ్యాయులకు, మీడియా మిత్రులకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాబా మందిరం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ గురుపూజ మహోత్సవంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు దంపతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు దంపతులు, ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు చిలుకూరి దినకర్ శాస్త్రి, అర్చకులు దాసోజు సతీష్ ఆచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తగూడెం కేంద్రంలో...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలోని పలు ప్రాంతాల్లో, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న సాయిబాబా ఆలయాల్లో బుధవారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ముర్రేడు బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దత్త సాయి మారుతి ధ్యాన మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు పూజ కార్యక్రమాలు జరిగాయి. గురు పౌర్ణమి వేడుకలతో ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. పూజా కార్యక్రమం అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# పదవులు బాధ్యతగా భావించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి....







**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తన్నీరు నాగేశ్వరరావు పిలుపు...**

వత్సవాయి ఎన్టీఆర్ జిల్లా, జూలై 29,తెలుగు జ్యోతి ప్రతినిధి:

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో లభించిన పదవులను గౌరవంగా భావించి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు, వత్సవాయి మండలం వత్సవాయి గ్రామంలోని వాసవి కళ్యాణ మండపంలో బుధవారం జిల్లాస్థాయిలో వివిధ అనుబంధ విభాగాల్లో పదవులు పొందిన నాయకులకు మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు మరింత చేరువై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.పార్టీలో ఐక్యతే బలమని, వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా అందరూ ఒకే నాయకత్వంలో సమష్టిగా పనిచేస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని, పదవి అనేది గౌరవంతో పాటు మరింత బాధ్యతను పెంచేదేనని అన్నారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించిన ఆయన, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి అవినీతికి ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. నియోజకవర్గంలో రోడ్లు, మౌలిక సదుపాయాలు పూర్తిగా దెబ్బతిన్నా ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సహజ వనరుల దోపిడీ, అవినీతి పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని, రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన తీర్పు ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీల నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# భక్తిశ్రద్ధలతో సాయిబాబా పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమం



సాయిబాబా ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసిన డీలర్ శ్రీనివాస్ గౌడ్ నిర్మల దంపతులు







**చేగూర్‌లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా..**
**అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్**
**అన్నదానాన్ని ప్రారంభించిన కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్**

తెలుగు జ్యోతి న్యూస్
షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 29:

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయిబాబా పల్లకి సేవ, ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. చేగూర్ రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్, పూజారులు కర్ణాకర్, మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేదమంత్రాల నడుమ ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ గురుపౌర్ణమి భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పర్వదినమని అన్నారు. గురువులను స్మరించుకోవడం, వారి ఆశీస్సులు పొందడం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భక్తి, సేవాభావంతో నిర్వహించే అన్నదానానికి విశిష్టమైన స్థానం ఉందని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం మహాదానమని చెప్పారు. గ్రామంలో ఇటువంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఇవి గ్రామంలో ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు యం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఒకే వేదికపై కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయగా, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, సాయిబాబా నామస్మరణతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, సర్పంచ్ బుగ్గ సాలయ్య, ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, గునుగుర్తి రాజశేఖర్, సోలిపేట శ్రీనివాస్, పబ్బే ప్రవీణ్, ఎండీ ఖలీద్, మాజీ వార్డు సభ్యులు పబ్బే శ్రీశైలం, యం గిరి గౌడ్, లెంకపోతుల రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు పబ్బే సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు మంగలి మహేష్, గ్రామ పెద్దలు లక్ష్మయ్య, రాజు గౌడ్, యువకులు పబ్బే నరేందర్, ఎర్రోళ్ల ప్రవీణ్, నర్సింగ్, కిరణ్, శివతో పాటు మహిళలు, యువత, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆప్మెల్‌లో 'సోలార్' వెలుగులు






**సోలార్ తో ఏటా రూ.24 లక్షల విద్యుత్ ఖర్చు ఆదా**
**ఈ ఏడాది రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల నికర లాభం నమోదుపై హర్షం**
**వ్యాపార విస్తరణకు చర్యలు**
**సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

విజయవాడలో ఉన్న సింగరేణి అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్ (ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్) స్వర్ణోత్సవాల సందర్భంగా ప్లాంట్ లో ఏర్పాటు చేసిన 300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ను సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి బుధవారం సింగరేణి భవన్ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్లాంటులో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లు, ఆర్ సి రోడ్లను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మార్గనిర్దేశంలో సింగరేణితోపాటు అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్ ను బహుముఖంగా విస్తరించే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. 50 ఏళ్ల ఆప్మెల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 63.13 కోట్ల టర్నోవర్, రికార్డు స్థాయిలో రూ. 23.33 కోట్ల నికర లాభాలను ఆర్జించడంపై ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. గత ఏడాది మంత్రి భట్టి విక్రమార్క ఆప్మెల్‌ను సందర్శించిన సమయంలో ఇచ్చిన దిశానిర్దేశం స్ఫూర్తితో సాధించిన విజయంగా అభివర్ణించారు. అలాగే ప్లాంట్‌ను సందర్శించిన సమయంలో ప్లాంట్ లో సౌకర్యాల మెరుగుదలకు హామీ ఇచ్చారని ఆయన ఆదేశాల పైన ప్లాంట్ ఆవరణలో సిసి, ఆర్సిసి రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. సెప్టెంబరు 1, 1976 లో ప్రారంభమైన ఆప్మెల్ సంస్థ ఈ ఏడాది స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ప్రస్తుతం ప్లాంటులో తయారు చేస్తున్న యంత్ర పరికరాలు విడిభాగాలతో పాటు రానున్న రోజుల్లో వివిధ పరిశ్రమల ఆధునిక అవసరాలను పరిగణనలోనికి తీసుకొని వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలన్నారు. ఆప్మెల్ అభివృద్ధికి, ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవడానికి, తద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి సింగరేణి సంస్థ ఎప్పుడు సహకరిస్తూనే ఉంటుందన్నారు.

**సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో విద్యుత్ ఖర్చులలో భారీ ఆదా..**

ఆప్మెల్ ప్లాంటు విద్యుత్ కాలనీ అవసరాలు కలిపి ప్రతీ ఏడాది 60 లక్షల రూపాయలు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం రూ. 1.24 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సోలార్ ప్లాంట్ తో ఏడాదికి 24 లక్షల రూపాయలు ఆదా అవుతుంది. ఐదేళ్లలో పెట్టుబడి మొత్తాన్ని రాబట్టుకోవచ్చు. అలాగే పర్యావరణ హిత చర్యలకు ప్రోత్సాహం అందించినట్లు అవుతుంది. ఆప్మెల్ ఛైర్మన్ ఎన్‌వికె శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో సంస్థ అభివృద్ధికి చేపట్టబోయే ప్రణాళికలను వివరించారు. సింగరేణి, కోల్ ఇండియా, ఎన్ఎండీసీ సంస్థల నుంచి లభించిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎం.తిరుమలరావు, ఈడీ(కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్)టి.శ్రీనివాస్, విజయవాడ ఆప్మెల్ నుంచి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాయిబాబాను ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ అధ్యక్షులు వాసు వరగాని బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాటి రెడ్డి)





నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 29

నిజాంపేట సర్కిల్ బండారి లేఔట్ 275వ డివిజన్ రాజీవ్ గృహకల్ప లో గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబాను దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ 275వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసు వరగాని, 276 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాటిరెడ్డి). ఆలయ అర్చకులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ బుద్ధ రమణ బాబు రిపోర్టర్ వివిఆర్ ప్రసాద్, డాక్టర్ మద్ది నారాయణరెడ్డి, గూడూరు మురళీకృష్ణ ,ప్రశాంత్ రెడ్డి, ఆది రెడ్డి దాసరి మహేష్, సాంబశివరావు, రవీందర్ రెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్ ,పితాని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, నయాబ్ ,మురళి ,గణేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మియాపూర్ డివిజన్ ప్రశాంత్ నగర్‌లో అక్రమ చర్చి నిర్మాణంపై అధికారులకు ఫిర్యాదు

**మియాపూర్ పోలీస్, మున్సిపల్, హెచ్ఎండీఏ, ఎమ్మార్వో కార్యాలయాల్లో ఫిర్యాదు**
**విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హామీ**

మియాపూర్, జూలై 29:



మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో సర్వే నంబర్ 100లో అక్రమంగా చర్చి నిర్మాణం చేపడుతున్నారని తెలుసుకొని స్థానిక బజరంగ్ దళ్ కార్యకర్తలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రజలు నివసించే ఇళ్ల మధ్య చర్చి నిర్మించి, మైకులు ఏర్పాటు చేయడం వల్ల శబ్ద కాలుష్యం ఏర్పడి స్థానికులకు ఇబ్బందులు కలుగుతాయని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మన్నె సోను, కూకట్‌పల్లి విశ్వకర్మ జిల్లా విద్యార్థి ప్రముఖ్‌తో పాటు బజరంగ్ దళ్ కార్యకర్తలు మన్యం (బీజేవైఎం), శ్రీను, కృష్ణ, భార్గవ్, సింహ, నవీన్‌లు మియాపూర్ పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయం, హెచ్ఎండీఏ, ఎమ్మార్వో కార్యాలయాల్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎమ్మార్వో, సంబంధిత స్థలాన్ని తక్షణమే పరిశీలించేందుకు అధికారులను పంపిస్తామని, విచారణ అనంతరం నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్యకర్తలు తెలిపారు.

## ఆంజనేయస్వామి విగ్రహం తొలగిస్తారని వస్తున్న వార్తలు చాలా బాధాకరం

**నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ బీజేపీ నాయకులు "పోకతోట సింహాచలం"**

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:





ఆమదాలవలస మండలం తిమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని బీజేపీ నాయకులు, నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ బి ఎల్ ఏ -1 పోకతోట సింహాచలం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడి విగ్రహం తొలగిస్తారని వస్తున్న వాస్తవాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోకతోట సింహాచలం మాట్లాడుతూ, గ్రామ కంఠంలో భక్తుల ఆరాధన కోసం ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి విగ్రహం తొలగిస్తాం వస్తున్న వాస్తవాలపై చాలా బాధాకరమని అన్నారు. ఈ అంశంలో వాస్తవ పరిస్థితులను తెలుసుకుని, చట్టబద్ధమైన మార్గంలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఆలయ కమిటీ సభ్యులు చట్టాన్ని గౌరవిస్తూ, సంబంధిత నిబంధనలకు అనుగుణంగా దేవాలయాల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అలాగే సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వినతిపత్రాలు సమర్పించాలని కోరారు. "హిందూ ధర్మాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, చట్టబద్ధమైన పరిష్కారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి" అని పోకతోట సింహాచలం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాలనగర్‌లో శ్రీ శ్రీ శ్రీ సతీష్ నాయర్ గురుస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి





తెలుగు జ్యోతి న్యూస్‌షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 29:

మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి శిష్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి విగ్రహాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, మంత్రోచ్చారణల నడుమ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గురుస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక గురువులు సమాజానికి సన్మార్గాన్ని చూపించే మహనీయులని, వారి బోధనలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప శిష్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# చేగూర్‌లో జై బాలాజీ రాంలాల్ స్వీట్ షాప్ ప్రారంభం..









ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 28

నందిగామ మండలంలోని చేగూర్ గ్రామంలో అరవింద్ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జై బాలాజీ రాంలాల్ స్వీట్ షాప్పు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు.ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన మిఠాయిలు, ఆహార పదార్థాలు అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని షాప్ నిర్వాహకుడు అరవింద్ మోర్చాకు ఆకాంక్షించారు. స్థానిక యువత వ్యాపార రంగంలో అడుగుపెట్టి ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్ల విట్టల్, కొత్తూరు మున్సిపల్ మాజీ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, బుగ్గొనిగూడ మాజీ సర్పంచ్ బండి నీలమ్మ రాజు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు బంటారం మల్లేష్ గౌడ్, టీఆర్ఎస్ యువ నాయకుడు శివచారి, చేగూరు టీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ తుక్కుగూడ రవి, గుండాల శ్రీను, నర్సిమ, శ్రీశైలం, రవి, మహేందర్, జగన్, సుధాకర్, జంగయ్య, పెట్రోల్ బంక్ రమేష్, తదితరులు పాల్గొని అరవింద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ కౌన్సిలర్ ఉపేందర్ రెడ్డి జన్మదినాన్ని సేవా భావంతో జరుపుకున్న శ్రీవాణినగర్ కాలనీవాసులు






అమీన్‌పూర్, జూలై 29: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్.. ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్న కాలనీవాసులు జన్మదిన వేడుకలను కేవలం కేక్ కట్ చేయడం, శుభాకాంక్షలు చెప్పుకోవడం వరకే పరిమితం చేయకుండా సమాజానికి స్ఫూర్తినిచ్చే విధంగా నిర్వహిస్తే వాటికి ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుంది. అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ ఉపేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీవాణినగర్ కాలనీవాసులు వినూత్నంగా స్పందించారు. ఆయనపై ఉన్న అభిమానాన్ని సామాజిక బాధ్యతతో మేళవిస్తూ స్థానిక "ది నెస్ట్" వృద్ధాశ్రమాన్ని.సందర్శించి అక్కడి వృద్ధులతో ఆత్మీయంగా సమయం గడిపారు.

వృద్ధాశ్రమానికి చేరుకున్న కాలనీవాసులు ముందుగా అక్కడి వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. వారి ఆరోగ్య పరిస్థితులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల మాదిరిగా వారితో మాట్లాడి, వారి అనుభవాలను విన్నారు. కొంతసేపు వారితో సంతోషంగా గడపడంతో వృద్ధులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం వృద్ధుల సమక్షంలో వారితో కలిసి జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను సాదాసీదాగా, కానీ ఎంతో ఆత్మీయంగా నిర్వహించారు. వృద్ధులు కూడా ఆనందంగా వేడుకల్లో పాల్గొని ఉపేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీవాసులు చూపిన ప్రేమ, ఆప్యాయత తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని వృద్ధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, మాజీ కౌన్సిలర్ ఉపేందర్ రెడ్డి గారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు. ఆయన జన్మదినాన్ని ఆర్భాటంగా కాకుండా వృద్ధుల మధ్య జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. పెద్దలను పలకరించడం, వారి యోగక్షేమాలు తెలుసుకోవడం, వారితో కొంత సమయం గడపడం ద్వారా నిజమైన ఆనందం లభించింది. ఉపేందర్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండి మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.అని తెలిపారు.

వృద్ధాశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, వృద్ధులను గుర్తు చేసుకుని వారి వద్దకు వచ్చి కొంతసేపు వారితో గడపడం గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు వృద్ధుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు తాము ఒంటరివాళ్లు కాదనే భావనను కలిగిస్తాయని పేర్కొన్నారు. కాలనీవాసులు చూపిన మానవత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సతీష్ రెడ్డి, రామకృష్ణ, తిరుపతి, తిరుపతయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొని వృద్ధులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మాజీ కౌన్సిలర్ ఉపేందర్ రెడ్డి పట్ల తమకున్న అభిమానాన్ని సేవా కార్యక్రమం ద్వారా వ్యక్తం చేసిన శ్రీవాణినగర్ కాలనీవాసుల చర్య పలువురి ప్రశంసలను అందుకుంది.

# ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల నారాయణగూడ జోన్ ఫ్రెషర్స్ పార్టీ -- 2026





ముఖ్య అతిథుల సందేశాలతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం... నిర్వాహకుడు డీన్ శివకుమార్‌కు ప్రశంసల వెల్లువ

హైదరాబాద్ జులై 29 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

చైతన్య విద్యాసంస్థల నారాయణగూడ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ -- 2026 వేడుకలు ఆర్టీసీ కళాభవన్‌లో అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్య, వినోదం, స్ఫూర్తి, సంస్కృతి సమ్మేళనంగా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఐపీఎస్) వైభవ్ గైక్వాడ్, ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజారావు, శ్రీ చైతన్య విద్యాసంస్థల నేషనల్ నీట్ కోఆర్డినేటర్ ఓ ఎగ్జిక్యూటివ్ డీన్ వి. కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర శ్రమతో ముందుకు సాగాలని అతిథులు సూచించారు. చదువుతో పాటు మంచి వ్యక్తిత్వం, సామాజిక బాధ్యత, నైతిక విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలను డీన్ శివకుమార్ అత్యంత సమర్థవంతంగా, క్రమబద్ధంగా నిర్వహించిన తీరును ముఖ్య అతిథులు,అధ్యాపకులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రతి అంశాన్ని చక్కగా సమన్వయం చేస్తూ విద్యార్థులకుచిరస్మరణీయ అనుభూతి నిఅందించినందుకుఆయననుఅభినందించారు.కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రిన్సిపాల్స్ డా. ఎస్. రవీందర్ రెడ్డి, కృష్ణ మాధవరావు, మూర్తి, జే. రవి, ప్రవీణ్ కుమార్, శరత్ బాబు, అన్నపూర్ణ రెడ్డి, వర్ధిని, సరస్వతి విశేష సేవలు అందించారు. వారి సమన్వయం, పర్యవేక్షణ, అంకితభావం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. అలాగే అన్ని క్యాంపస్‌ల ఇన్‌చార్జ్ సైదులు అందించిన విశేష సహకారం కార్యక్రమ నిర్వహణను మరింత విజయవంతం చేసింది. అధ్యాపకులు, సిబ్బంది, నిర్వాహక బృందం సమిష్టి కృషితో ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, వినోదాత్మకఅంశాలుప్రేక్షకులనువిశేషంగాఆకట్టుకున్నాయి. కార్యక్రమం అంతా ఉత్సాహభరితవాతావరణంలో కొనసాగగా, నూతన విద్యార్థులు తమ కళాశాల జీవితానికి ఇది ఒక అద్భుతమైన ఆరంభమని ఆనందం వ్యక్తం చేశారు.ఈ ఫ్రెషర్స్ పార్టీ ద్వారా శ్రీ చైతన్య విద్యాసంస్థలు మరోసారి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాల పెంపొందింపునకు ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నాయోస్పష్టమైందనిప లువురుఅభిప్రాయపడ్డారు. కార్యక్రమంవిజయవంతంగా ముగియడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, ముఖ్య అతిథులు నిర్వాహకులను అభినందించారు.

## పాలమాకులలో శ్రీ శ్రీ శ్రీ సతీష్ నాయర్ గురుస్వామి చిత్రపటానికి ఘన నివాళులు.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న అయ్యప్ప భక్తులు




తెలుగు జ్యోతి న్యూస్‌షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 29:

శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో చిన్న జీయర్ స్వామి ఆశ్రమం రోడ్డుపై సతీష్ నాయర్ గురుస్వామి చిత్రపటానికి అయ్యప్ప శిష్యులు ఘనంగా నివాళులర్పించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురుస్వామి సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గురుస్వామి చూపిన ఆధ్యాత్మిక మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ఆయన బోధనలు భక్తులకు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయని పాల్గొన్న వారు పేర్కొన్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గురుస్వామిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో హిమా బిందు రాజు, లక్ష్మయ్య యాదవ్, జిల్లెల్ల బాల్రెడ్డి, జిల్లెల్ల రామ్ రెడ్డి, హరి జీవన్, మాదారం నరసింహ గౌడ్, వీర మల్లేష్, వెంకట్ రామ్ రెడ్డి, నవపేట్ శేఖర్ గౌడ్, బంటారం సుదర్శన్ గౌడ్, హైదరాబాద్ ప్రసాద్, ప్రభాకర్ యాదవ్, సోమ్లా నాయక్, మాదారం పెద్ద నరసింహ గౌడ్, నారాయణ, డబ్బులు గూడెం యాదయ్య, షాబాద్ రవి గౌడ్, కొండ రెడ్డి విష్ణుమూర్తి, నిరంజన్ గౌడ్, విరమోనీ శ్రీనివాస్, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, తదితర అయ్యప్ప శిష్యులు పాల్గొన్నారు.

## మెదడు, వెన్నెముక శస్త్రచికిత్సల్లో ఆధునిక సాంకేతికతతో మెరుగైన ఫలితాలు






ప్రారంభ దశలోనే వ్యాధి నిర్ధారణతో సురక్షిత చికిత్స సాధ్యం: ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీ కృష్ణ చైతన్య కొండేటి మరియు డాక్టర్ సవిత్ర శాస్త్రి బి.వి

తెలుగు జ్యోతి హైదరాబాద్, జూలై 29:

మెదడు, వెన్నెముక సంబంధిత వ్యాధుల భారము రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక వైద్య సాంకేతికతతో చికిత్సలు మరింత సురక్షితంగా, సమర్థవంతంగా మారుతున్నాయని ప్రముఖ వైద్య నిపుణులు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రి స్పైన్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ శ్రీ కృష్ణ చైతన్య కొండేటి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ ఓ మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జన్ లిడాక్టర్ సవిత్ర శాస్త్రి బి.వి.లి మీడియాతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఈ విషయాలను వెల్లడించారు.మెదడు, వెన్నెముక వ్యాధుల లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత కీలకమని వారు తెలిపారు. నిరంతర వెన్నునొప్పి, చేతులు లేదా కాళ్లలో బలహీనత, తిమ్మిరి, నడకలో అసమతుల్యత, తరచూ తలనొప్పి, మాటతీరు లేదా చూపులో మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సా విధానాల్లో మందులతో చికిత్స, మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జరీలు, ఆధునిక మెదడు శస్త్రచికిత్సలు వంటి పలు ఎంపికలు ఉన్నాయని తెలిపారు. ప్రతి రోగి ఆరోగ్య పరిస్థితి, వ్యాధి తీవ్రత, ఇతర వైద్య అంశాలను పరిగణనలోకి తీసుకుని చికిత్స నిర్ణయిస్తామని వివరించారు.

ఓపెన్ సర్జరీల స్థానంలో మినిమల్లీ ఇన్వేసివ్ శస్త్రచికిత్సలు వేగంగా విస్తరిస్తున్నాయని, వీటి ద్వారా కణజాల నష్టం, రక్తస్రావం తగ్గడంతో పాటు ఆస్పత్రిలో ఉండే రోజులు తగ్గి రోగులు త్వరగా కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. అత్యాధునిక ఇమేజింగ్, నావిగేషన్ టెక్నాలజీల వినియోగంతో శస్త్రచికిత్సల ఖచ్చితత్వం, భద్రత మరింత పెరిగిందని చెప్పారు.మెదడు శస్త్రచికిత్సల్లో నావిగేషన్ గైడెడ్, ఎండోస్కోపిక్ పద్ధతుల వల్ల మెదడులోని అత్యంత సున్నితమైన భాగాలకు హాని కలగకుండా అధిక ఖచ్చితత్వంతో శస్త్రచికిత్సలు నిర్వహించే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. దీంతో రోగుల కోలుకునే సమయం తగ్గడమే కాకుండా చికిత్స ఫలితాలు కూడా మెరుగుపడుతున్నాయని వెల్లడించారు.ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీ కృష్ణ చైతన్య కొండేటి మరియు డాక్టర్ సవిత్ర శాస్త్రి బి.వి మాట్లాడుతూ రోగుల అవగాహన, భద్రత, సరైన వైద్య నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యులు సూచించారు. మెదడు లేదా వెన్నెముక సమస్యకు శస్త్రచికిత్స అవసరం ఉందదని, అనుభవజ్ఞులైన వైద్యుల సమగ్ర పరీక్ష అనంతరమే చికిత్సను నిర్ణయించుకోవాలని స్పష్టం చేశారు.ప్రజల్లో మెదడు, వెన్నెముక ఆరోగ్యంపై అవగాహన పెంచడం, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

# ఆగస్త్య అగ్రో -- కెమ్లీ అగ్రిటెక్ భాగస్వామ్యం





**తెలుగు జ్యోతి జూలై 29 ;**

దక్షిణ భారతదేశంలో పేటెంట్ పొందిన పంట సంరక్షణ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానున్న ఆగస్త్య అగ్రో వ్యూహాత్మక విస్తరణతో వచ్చే మూడు సంవత్సరాల్లో రూ.300 కోట్ల నుంచి రూ.600 కోట్ల టర్నోవర్ లక్ష్యం సికింద్రాబాద్ , జూలై 29, 2026: తెలంగాణకు చెందిన ప్రముఖ అగ్రోకెమికల్ సంస్థ ఆగస్త్య అగ్రో లిమిటెడ్ (వార్షిక టర్నోవర్ రూ.300 కోట్లు), న్యూఢిల్లీకి చెందిన వినూత్నమైన పేటెంట్ పొందిన పంట సంరక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థ కెమ్లీ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా దక్షిణ భారతదేశ రైతులకు అత్యాధునిక పేటెంట్ పొందిన పంట సంరక్షణ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానున్నారు.

ఈ అవగాహన ఒప్పందంపై ఆగస్త్య అగ్రో లిమిటెడ్ వ్యవస్థాపకుడు ప మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మురళి మల్లంపాటి, కెమ్లీ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజన్ కుమార్ ఐలావధి సికింద్రాబాద్లోని ఆగస్త్య అగ్రో కార్పొరేట్ కార్యాలయంలో సంతకాలు చేశారు.ఈ భాగస్వామ్యం ద్వారా కెమ్లీ సంస్థ అభివృద్ధి చేసిన పేటెంట్ పొందిన క్రిమిసంహారకాలు, శిలీంద్రనాశకాలు, కలుపు నివారణ మందులు, మొక్కల పెరుగుదల నియంత్రకాలు, ఎరువులు, మొక్కల పోషక ఉత్పత్తులను ఆగస్త్య అగ్రో దక్షిణ భారత మార్కెట్లో ప్రవేశపెట్టనుంది. ఉత్పత్తుల అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్, పంపిణీ వంటి రంగాల్లో కూడా ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా రాబోయే మూడు సంవత్సరాల్లో రూ.600 కోట్ల వ్యాపారం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ఆగస్త్య అగ్రో వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మురళి మల్లంపాటి మాట్లాడుతూ, "కెమ్లీ యొక్క పేటెంట్ టెక్నాలజీని, ఆగస్త్య అగ్రో యొక్క బలమైన తయారీ సామర్థ్యం మరియు విస్తృత పంపిణీ వ్యవస్థతో కలిపి రైతులకు అధునాతన, నాణ్యమైన పంట సంరక్షణ పరిష్కారాలను అందించడమే మా లక్ష్యం. ఈ భాగస్వామ్యం మా సంస్థ అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుంది" అని తెలిపారు.కెమ్లీ అగ్రిటెక్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజన్ కుమార్ ఐలావధి మాట్లాడుతూ, "దక్షిణ భారతదేశంలో విస్తరించడానికి ఆగస్త్య అగ్రో సరైన భాగస్వామి. ఇరు సంస్థల బలాలను సమన్వయం చేసి రైతుల ఆదాయాన్ని పెంచే, ఆధునిక సాంకేతికత ఆధారిత పంట సంరక్షణ పరిష్కారాలను అందిస్తాము" అని చెప్పారు.ప్రస్తుతం ఆగస్త్య అగ్రో తొమ్మిది రాష్ట్రాల్లో 4,500కు పైగా డీలర్ల నెట్వర్క్ ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. రాబోయే సంవత్సరాల్లో మరో 2,500 మంది డీలర్లను చేర్చుకుని దేశవ్యాప్తంగా తన వ్యాపారాన్ని మరింత విస్తరించనుంది. వరితో పాటు పత్తి, మిర్చి, తోట పంటలు, పప్పు ధాన్యాల విభాగాల్లో కూడా సంస్థ తన ఉనికిని బలోపేతం చేస్తోంది."వ్యూహాత్మక భాగస్వామ్యాలు, కొత్త ఉత్పత్తుల ప్రవేశం, మార్కెట్ విస్తరణ ద్వారా రాబోయే మూడు సంవత్సరాల్లో మా టర్నోవర్ను రూ.300 కోట్ల నుంచి రూ.600 కోట్లకు పెంచుతామని విశ్వసిస్తున్నాం," అని శ్రీ మురళి మల్లంపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ చందూరి, వైస్ ప్రెసిడెంట్ (సేల్స్ ప మార్కెటింగ్) శ్రీ సారా నర్సయ్య, ఇరు సంస్థల సీనియర్ అధికారులు, ఛానెల్ భాగస్వాములు మరియు వినియోగదారులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా పర్యటనలో ప్రజా సమావేశాలకు అనుమతి లేదు....

**జైలులో ఉన్న వ్యక్తిని పరామర్శించి వెళ్లేందుకు మాత్రమే పోలీసుల అనుమతి....**

**జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర్ రెడ్డి, ఐపీఎస్...**

**తెలుగు జ్యోతి న్యూస్ శ్రీకాకుళం జిల్లా :**




మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గురువారం శ్రీకాకుళం జిల్లా పర్యటనకు సంబంధించి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి, ఐపీఎస్ పర్యటన అనుమతులపై స్పష్టత ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మరియు పార్టీ ప్రతినిధులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు అనుమతి కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దరఖాస్తులో బహిరంగ సభ, ర్యాలీ, రోడ్ షో లేదా ప్రజా సమావేశాల నిర్వహణకు ఎలాంటి అనుమతి కోరలేదు. అలాగే ఆ తరహా కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలు కూడా సమర్పించలేదు. అందువల్ల అటువంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వబడలేదు.ములాఖాత్కు అనుమతి మంజూరు చేసిన పక్షంలో, జైలులో ఉన్న వ్యక్తిని పరామర్శించి తిరిగి వెళ్లేందుకు మాత్రమే పోలీసు అనుమతి వర్తిస్తుంది.విశాఖపట్నం నుండి శ్రీకాకుళం అంపోలో జిల్లా జైలులో ఉన్న వ్యక్తిని ములాఖాత్ ద్వారా కలిసేందుకు సంబంధిత జైలు అధికారులు నిబంధనల ప్రకారం అనుమతిలు మేరకు ఆ పర్యటనకు అవసరమైన అనుమతులను శ్రీకాకుళం జిల్లా పోలీసులు కల్పిస్తారు.భారత ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు లేదా ప్రజలు పెద్ద సంఖ్యలో గుమికూడే కార్యక్రమాలకు అనుమతి లేదు.పర్యటన సందర్భంగా గరిష్టంగా 8 వాహనాలతో కూడిన కాన్వాయ్కు మాత్రమే అనుమతి ఇవ్వబడుతుంది. ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.పోలీసు శాఖ విధించిన షరతులు లేదా చట్టబద్ధమైన నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే, సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయి అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## అద్వాన స్థితిలోజమిస్తాపూర్ స్టేజ్ బస్ స్టాప్.

**ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు.. మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి**





తెల్కపల్లి: నాగర్కర్నూల్ జిల్లాలోని తెల్కపల్లి మండలం జమిస్తాపూర్ స్టేజ్ వద్ద ఉన్న ఆర్టీసీ బస్ స్టాప్ అధ్వానంగా మారింది. బస్ కోసం వేచి ఉండే ప్రయాణికులు కూర్చునేందుకు సరైన సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్ స్టాప్లోని బెంచీలు దెబ్బతినగా, పరిసరాలు కూడా నిర్లక్ష్యానికి గురయ్యాయి. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు తెలిపారు.జమిస్తాపూర్, కార్వంగ, తాళ్లపల్లి తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఈ బస్ స్టాప్ను వినియోగిస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బస్ స్టాప్కు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అందులో మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలు చేస్తునారు

## సిద్దాపూర్ డంపు యార్డుతో దళితుల జీవితాలు అస్తవ్యస్తం

**షాద్ నగర్ బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య**

**సిద్ధాపూర్ సమస్యపై జాతీయ ఎస్సీ కమిషన్కు వినతి**

**ఢిల్లీలో వడ్డేపల్లి రామ్చందర్ను కలిసిన బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 29**



కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు వల్ల ప్రభావితమయ్యే ఎస్సీ కుటుంబాలు, అసైన్డ్ భూములు కోల్పోయిన రైతులు, చిన్న, సన్నకారు రైతుల హక్కులు, ఆరోగ్యం, తాగునీరు, జీవనోపాధిని రక్షించాలని కోరుతూ బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య ఢిల్లీలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రామ్చందర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిద్ధాపూర్, పరిసర గ్రామాల్లోని పలువురు ఎస్సీ కుటుంబాలకు గతంలో ప్రభుత్వం అసైన్డ్ భూములు కేటాయించిన విషయాన్ని కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు.

## అజీమ్ ప్రేమ్ జీ బెంగళూరులో( టెండర్ కోడ్) ఇస్తానన్న నాకు వద్దన్నాను గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్.

**తెలుగు జ్యోతి దినపత్రిక 29 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**







కొండాపూర్ మండలం,తెర్పోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ భారతదేశంలోని ధనవంతులలో ఒకరైన గుజరాత్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇంజనీర్ సాఫ్ట్ వేర్ సంస్థలో ఒకటైన విప్రో సంస్థకు అధ్యక్షులు, అజీమ్ ప్రేమ్ జీ నన్ను గుర్తించి బెంగుళూరులో (టెండర్ కోడ్) ఇస్తానన్నారు. నేను వారితో మాట్లాడుతూ నాకు ధనం కన్నా మా ప్రజలు నాకు ముఖ్యం, నేను ప్రజాసేవ చేద్దామని అనుకున్నాను కాబట్టి నాకు వద్దన్నాను అని తెలియజేశాను అన్నారు. ధనం కన్నా ప్రజాసేవే నాకు ముఖ్యమని తెలియజేసిన తెర్పోల్ గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్. ఆయన ఆశయాలకు సిద్ధాంతాలను మెచ్చుకొని పొగడ్తలతో కొనియాడారు అన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం అభివృద్ధి నాకు ముఖ్యమని సతీష్ ముదిరాజ్ తెలియజేశారు. గ్రామ ప్రజల కష్టాలు నా కష్టాలుగా భావించి వారి సంక్షేమం కోసం అభివృద్ధి కోసం జీవితాంతం పనిచేస్తానని , నాకు జన్మనిచ్చిన ఊరికి రుణపడి ఉంటాను అన్నారు గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ . గ్రామంలో చదువుకునే విద్యార్థులకు వారు ఉన్నత చదువులు చదువుకోవడానికి నాతో ఎంత సహాయం అయితే అంత చేస్తాను మీరు ఉన్నత చదువులు చదువుకొని మంచి పొజిషన్ లో ఉండాలన్నదే నా కోరిక అని తెలియజేశారు. మీరు ఉన్నత చదువులు చదివి ఈ ఊరు కు , కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. నా వంతు నేను సహాయం చేస్తూనే ఉంటాను అన్నారు.

## కట్యాచార్యులపేట గ్రామం లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

**ఎక్స్ సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు....**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :**





ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామం లో షిర్డీ సాయిబాబా మందిరం దగ్గర గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామ ప్రజలు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీక రించారు. ఈ కార్యక్రమంలో కట్యాచార్యులపేట సర్పంచ్, శ్రీ సాయి ధ్యాన మందిర కమిటీ మరియు గ్రామ పుర ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## గురు పౌర్ణమి వేడుకలలో పాల్గొన్న బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగనాయప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ శనగల ధనరాజ్ యాదవ్

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 29**



నిజాంపేట సర్కిల్ రాజీవ్ గాంధీ నగర్ , నిజాంపేట , గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా సాయి బాబా దేవాలయం లను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎంసి నిజాంపేట సర్కిల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ , మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ . ఈ కార్యక్రమములో సాయిబాబా భక్తులు పాలుగున్నారు.

## జర్నలిస్టు వివిఆర్ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 29**





నిజాంపేట సర్కిల్ సీనియర్ జర్నలిస్ట్ వి వి ఆర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడినవి. వీడియో ప్రసాద్ కి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు కొలన్ లక్ష్మారెడ్డి నరసింహ రాజు, రవి ,మధు , అరిగే ముత్యాలు ముదిరాజ్, మేకల బాలకృష్ణ, దండుల స్వామి, జె. అనిల్ కుమార్, రమేష్ ,తదితరులు పాల్గొని జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఈనాటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్య ద్వారానే ప్రగతికి మార్గం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే యువత రాజకీయంగా కూడా ఎదగాలని హితవు పలికారు.

## చేగూర్ గ్రామంలో గురు పౌర్ణమి వేడుకల్లో సాయిబాబా పల్లకి సేవ.. భక్తిశ్రద్ధలతో

**పాల్గొన్న మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్,**

**టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 29**





నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన సాయిబాబా పల్లకి సేవ భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్, యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్ పాల్గొని సాయిబాబా పల్లకికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి సేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు గురువు మార్గదర్శనం సమాజానికి వెలుగునిచ్చే శక్తి అని పేర్కొంటూ, గురు పౌర్ణమి ఆధ్యాత్మికతను, భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే పవిత్ర పర్వదినమని అన్నారు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారి మల్లికార్జున్, కర్ణాకర్, అన్నారం సాలేష్ గౌడ్, బంటారం చంద్రమౌళి గౌడ్, ఆర్ అంజయ్య గౌడ్, లక్ష్మయ్య గుప్తా, ఎం శ్రీశైలం గౌడ్, వార్డు సభ్యుడు పబ్బే శేఖర్, పెట్రోల్ బంక్ రమేష్, గారెల జంగయ్య, బంటారం శివకుమార్ గౌడ్, టి రవి, శ్రీను, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ ఉద్యమకారుల మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోత సునీత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

**హైదరాబాద్ జులై 29 (తెలుగు జ్యోతి ప్రతినిధి)**



తెలంగాణ ప్రదేశ్ ఉద్యమకారుల మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోత సునీత జన్మదిన వేడుకలు మంగళవారం హైదరాబాద్లో ఘనంగా సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ ఉద్యమకారుల సేవా సమితి గౌరవ సలహాదారు గంధం రాములు, రాష్ట్ర అధ్యక్షులు గ్యార శ్రీనివాస్ హాజరై పోత సునీతను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మహిళా ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని, మహిళా విభాగాన్ని బలోపేతం చేస్తూ సునీత చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూజేఏసీ కార్యదర్శి కందుల ధనలక్ష్మి, బహుజన సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకురాలు కంబాలపల్లి శాంత, కుమారి, లంకల రేణుక లలిత, అనిత, సరోజ, మల్లేశ్వరి, ప్రభ, లతా రెడ్డి, పీపుల్స్ మీడియా టీం సంపత్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి, ఆధ్యాత్మిక శోభతో బీరంగూడ

# డివిజన్‌లో గురుపౌర్ణమి మహోత్సవాలు ఘనంగా నిర్వహణ

పటాన్‌చెరు, జూలై 29: తెలుగు
జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు. భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలువేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్గురువును దైవస్వరూపంగా భావించి ఆరాధించే పవిత్రమైన గురుపౌర్ణమి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గం లోని బీరంగూడ డివిజన్‌లో భక్తి పారవశ్యంతో మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎన్ఆర్ఐ శ్రీనివాస్ నగర్ కాలనీ, షిరిడి సాయి కాలనీతో పాటు బీరంగూడ శివాలయం గోశాలలోని శ్రీ సాయిబాబా ఆలయాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి. ఉదయం నుంచే వేదమంత్రోచ్ఛారణలు, భజనలు, సాయినామ స్మరణతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా నిర్వహించిన గురుపౌర్ణమి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సాయిబాబా విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హారతుల్లో పాల్గొన్నారు.



అనంతరం భక్తులతో కలిసి సాయినామ స్మరణలో పాల్గొని, జిల్లా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేసి, కాట సుధా శ్రీనివాస్ గౌడ్‌కు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువుల పట్ల తమ భక్తి, గౌరవాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉంది. మనకు జ్ఞానాన్ని ప్రసాదించి సన్మార్గంలో నడిపించే గురువును స్మరించుకునే పవిత్రమైన రోజు గురుపౌర్ణమి. సమాజంలో ఆధ్యాత్మికత, మానవీయ విలువలు మరింత బలోపేతం కావాలంటే



ప్రతి ఒక్కరూ గురువుల బోధనలను ఆచరించాలి. ప్రేమ, సేవ, దయ, సహనం వంటి విలువలను జీవితంలో అలవర్చుకుంటే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు. గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలు, పుష్పాభిషేకాలు, సాయిబాబా పాలాభిషేకం, భజన కార్యక్రమాలు, మహామంగళహారతి నిర్వహించగా భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, కాలనీవాసులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గురుపౌర్ణమి వేడుకలను విజయవంతం చేశారు.

# నాలుగు దశాబ్దాల ఘన చరిత్రకు నూతన నాయకత్వం

**మైత్రి క్రికెట్ క్లబ్ 20వ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

పటాన్‌చెరు: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

సీనియర్ సభ్యులకు ఘన సన్మానం.. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకులు మాద్రి పృథ్వీరాజ్నాలుగు దశాబ్దాలకు పైగా క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న మైత్రి క్రికెట్ క్లబ్‌లో 20వ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడం క్లబ్ సభ్యుల్లో ఆనందోత్సాహాలను నింపింది. 1982లో స్థాపించబడిన ఈ క్లబ్ నేటికీ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ అనేక మంది యువ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తోందని సభ్యులు పేర్కొన్నారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా పి. హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్ గిరి గోస్వామి, సహాయ కార్యదర్శిగా అడ్డుగారు, ప్రచార కార్యదర్శిగా ఎస్. సుమన్ లాల్, కోశాధికారిగా మునవర్ హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం సభ్యులు నూతన కమిటీని ఘనంగా అభినందిస్తూ పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ సహ



వ్యవస్థాపకులు మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, 1982 నుంచి మైత్రి క్రికెట్ క్లబ్ అభివృద్ధికి అండగా నిలిచిన సీనియర్ సభ్యుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. క్లబ్ అభివృద్ధికి విశేష కృషి చేసిన సీనియర్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో మైత్రి క్రికెట్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తోందని, ఇలాంటి సంస్థలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సమిష్టిగా పనిచేసి క్లబ్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.
క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా మైత్రి క్రికెట్ క్లబ్ అనేక క్రీడా పోటీలను నిర్వహిస్తూ



యువ ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్లను నిర్వహించి యువ క్రీడాకారులకు అవకాశాలు కల్పించేందుకు నూతన కార్యవర్గం కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, మాజీ కార్యవర్గ సభ్యులు, క్రీడాకారులు, అభిమానులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.
"నాలుగు దశాబ్దాల చరిత్రను మరింత విజయవంతంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత నూతన కార్యవర్గంపై ఉంది. యువతకు స్ఫూర్తిదాయకమైన క్రీడా వేదికగా మైత్రి క్రికెట్ క్లబ్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం" అని కార్యక్రమంలో పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు

# మన శత్రువైన సరే ఓటు మిస్ అవుతుంది అంటే ఆ

# ఓటు నమోదు చేయాల్సిందే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.



సంగారెడ్డి పట్టణంలో తూర్పు జగ్గారెడ్డి .. నిర్మల ఆధ్వర్యంలో కాంగ్రెస్ (బి ఎల్ ఎ) ల తో సమీక్ష సమావేశం.

తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక
29 జులై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో తూర్పు జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి డిసిసి అధ్యక్షురాలు ఆధ్వర్యంలో కాంగ్రెస్( బి ఎల్ ఏ )ల తో సమీక్ష సమావేశం నిర్వహించినారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ తమ శత్రువు అయినా సరే ఓటు మిస్ అవుతుంది అంటే ఆ ఓటు నమోదు చేయాల్సిందేనన్నారు. ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోవద్దని, ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ పథకాలు అంద వన్నారు. ఓట్ల కోసం, రాజకీయాల కోసం కాకుండా ప్రజలను కాపాడడానికి సర్ ప్రక్రియ తోడ్పడాలని రాహుల్ గాంధీ అన్నారని గుర్తు చేశారు. నెల రోజుల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు చాలా కష్టపడుతున్నారని, సర్ పై ఐదు సమావేశాలు పెడితే ప్రతి ఒక్క బిఎల్ఎ వచ్చారని అభినందించారు. చివరిగా ఆగస్టు రెండున మరో సమావేశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉందని నెల రోజుల నుంచి ఏఐసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సర్ పై జూమ్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఏ ఒక్క ఓటు మిస్ కావద్దని, బిజెపి కుట్రలు ఎటు నుంచి ఎటు పోతాయో తెలియదు అన్నారు. ఎన్నికల సంఘం మోడీ ప్రభుత్వ





నేతృత్వంలో పనిచేస్తుందని ఆరోపించారు. బోనాల పండుగ ఉందని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.ఓటు హక్కు పోతే మళ్ళీ రాదని మనకు ఓట్లు వేస్తారా లేదా అని ఆలోచన చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, వివిధ మండలాల పార్టీ ప్రెసిడెంట్ లు, బ్లాక్ ప్రెసిడెంట్ లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, బి ఎల్ వో లు, పార్టీ గ్రామ అధ్యక్షులు, బూత్ కన్వీనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీఆర్ చౌరస్తా ట్రాఫిక్‌కు బ్రేక్ ఎప్పుడూ..?

**ట్రాఫిక్ పోలీసులను శాశ్వతంగా నియమించాలని ప్రజల డిమాండ్..**
**అమీన్‌పూర్ లింగంపల్లి ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాల నిలిచివేత**
**వర్షంతో మరింత దయనీయమైన పరిస్థితి...**

అమీన్‌పూర్, జూలై 29: తెలుగు
జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్



అమీన్‌పూర్--లింగంపల్లి ప్రధాన రహదారిలోని కేజీఆర్ చౌరస్తా నిత్యం ట్రాఫిక్ సమస్యకు కేంద్రబిందువుగా మారింది. ఉదయం, సాయంత్రం వేళల్లో భారీగా పెరుగుతున్న వాహనాల రద్దీతో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, పాఠశాల బస్సులు, ఆర్టీసీ బస్సులు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. బుధవారం ఉదయం కురిసిన వర్షంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారి, ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు గంటలపాటు ట్రాఫిక్‌లోనే చిక్కుకుపోయారు.ఈ రహదారి నరేంద్ర కాలనీ, పీఎస్ఆర్ కాలనీ, లాలాబాయి కాలనీ, యాక్సిస్ పాప కాలనీ, మణికంఠ హోమ్స్, శ్రీనివాస హోమ్స్, సాయి విల్లాస్, ఆర్ఆర్ హోమ్స్, భరత్‌నగర్, బొల్లారం ప్రాంతాలతో పాటు లింగంపల్లి, మియాపూర్, బాచుపల్లి, బాహ్య వలయ రహదారి వైపు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో ప్రతిరోజూ వేలాది మంది ఈ మార్గాన్ని వినియోగిస్తున్నారు. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు లేకపోవడంతో సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది.స్థానికుల కథనం ప్రకారం, రద్దీ సమయాల్లో కేజీఆర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ పోలీసు సిబ్బంది లేకపోవడం వల్ల వాహనాలు అస్తవ్యస్తంగా నిలిచిపోతున్నాయి. ముఖ్యంగా పాఠశాలలు, కార్యాలయాల సమయాల్లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి, అత్యవసర పనుల కోసం వెళ్లేవారు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షాకాలంలో రహదారిపై గుంతల్లో నీరు నిల్వ ఉండటం, బురద పేరుకుపోవడం వల్ల వాహనాల వేగం తగ్గిపోతోంది. ద్విచక్ర వాహనదారులు ప్రమాదభయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. నీటితో నిండిన గుంతల లోతు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి మరమ్మతులు సకాలంలో చేపట్టకపోవడం కూడా ట్రాఫిక్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోందని పేర్కొంటున్నారు.స్థానికులు మాట్లాడుతూ, "అమీన్‌పూర్ నుంచి నగరంలోని పలు ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి ఇదే. ప్రతిరోజూ వేలాది మంది ఈ మార్గాన్ని వినియోగిస్తున్నప్పటికీ ట్రాఫిక్ నియంత్రణకు శాశ్వత చర్యలు కనిపించడం లేదు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ పోలీసులను నియమించి, రహదారిని మరమ్మతు చేస్తే సమస్యకు గణనీయమైన పరిష్కారం లభిస్తుంది" అని తెలిపారు.అమీన్‌పూర్ పరిసర ప్రాంతాల్లో జనాభా, వాహనాల సంఖ్య వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో కేజీఆర్ చౌరస్తా వద్ద ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ ప్రణాళిక అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే శాశ్వత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రజల ప్రధాన డిమాండ్లుకేజీఆర్ చౌరస్తా వద్ద శాశ్వతంగా ట్రాఫిక్ పోలీసులను నియమించాలి.ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో అదనపు ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలి.రహదారిలోని గుంతలను వెంటనే పూడ్చి మరమ్మతులు చేపట్టాలి. వర్షపు నీరు నిల్వ కాకుండా పారుదల వ్యవస్థను మెరుగుపరచాలి.ట్రాఫిక్ సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.అక్రమ పార్కింగ్, రహదారి ఆక్రమణలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, సంగారెడ్డి జిల్లా అధికారులు, అమీన్‌పూర్ మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుని కేజీఆర్ చౌరస్తా ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రద్దీ సమయాల్లో సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ, రహదారి మరమ్మతులు చేపడితే వేలాది మంది ప్రజలకు ఉపశమనం కలుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# తెర్పోల్ లో శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి

# జాతరను ఘనంగా జరిపించిన గ్రామ ప్రజలు.

తెలుగు జ్యోతి దినపత్రిక 29 జూలై సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో అనంత పద్మనాభ స్వామి జాతరను ఘనంగా జరిపించిన గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్, మరియు ఉప సర్పంచ్ , మరియు బి మల్లేశం, పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ మాట్లాడుతూ మనకు మన పూర్వీకులు ఇచ్చిన గొప్ప సాంప్రదాయాలను మనం కాపాడుకుందాం అని తెలియజేశారు. భక్తులు అనంత పద్మనాభ స్వామి వారి కీర్తనలు స్తుతిస్తూ భజనలు నిర్వహించారు. ఆటపాటలతో ఉల్లాసంగా దేవుని సన్నిధిలో గడిపినారు. యువకులు నృత్యాలు చేసినారు. భగవంతుడి ఆశీస్సులు గ్రామ ప్రజల పైన ఎల్లకాలం ఉండాలని కోరినారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండే విధంగా భగవంతుడి కృప గ్రామ ప్రజల పైన ఉండాలని భగవంతుని వేడుకున్నారు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223